01ATP14F_01ATP14F.qxd 14-05-2025 PM 11:42 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 15 మే 2025 పేజీలు : 04

నమ్మిపోదురు గాక మాకేంటి సిగ్గు..!

- తవ్వుకుపోతున్నా తలాడిస్తున్న అధికారులు - పూడికతీత మాటున మట్టి మాఫియా

- ఆరు నెలలుగా అన్నదాతల నోట్లో మట్టి - రూ. కోట్లలో దండుకుంటున్న వైనం

ఇష్టారీతిన తోడేస్తున్నా తలాడిస్తున్న అధికారులు, రైతుల ప్రయోజనం మాటున మాటేసిన మట్టి మాఫియా,అడ్డుకోలేకపోతున్న అధికారుల తూతూ మంత్రపు తనిఖీలు

తాడిపత్రి, మే 14, ప్రభాతవార్త:
కొండలు, గుట్టలు, చెరువులు ఇలా ఎక్కడ పడితే అక్కడ మట్టి మాఫియా అక్రమంగా ఒండ్రుమట్టి,గ్రావెల్ తవ్వకాలు చేపడుతూ రూ. కోట్లు కొల్లగొడుతోంది. ఎవరైనా అడిగితే ప్రలోభపెట్టడం, అప్పటికీ వినకపోతే బెదిరింపులకు దిగుతోంది.

యాడికి మండలంలోని రాయలచెరువులో మట్టిదందా, ఆ చెరువుకు ఆదరువుగా ఉన్న గుట్టల్లో గ్రావెల్ తవ్వకాల దందా నేతల అండ దండలతో మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా చెరువులో తవ్వకాలకు పాల్పడుతుంటే మరి కొందరు తెలివిగా గుట్టల్లో ఇతరులు అనుమతులు పొందినచోట ఎలాంటి రాయల్టీలు లేకుండా గ్రావెల్‌ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నిలువరించాల్సిన రెవెన్యూ, జలవనరులు, గనుల శాఖ అధికారులు నిద్ర నటిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి ఎటుచూసినా రూ. కోట్ల మేర గండికొడుతున్నారు. 647 ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సిన రాయలచెరువు చెరువు ఒక ఎకరా ఆయకట్టుకు నీరందించ లేకపోతున్నా అక్రమార్కులకు మాత్రం పంట పండిస్తోంది. 525 ఎకరాల్లో విస్తరించిన ఈ చెరువు పూడిక చాలా సారవంతమైనది కావడంతో సమీప రైతులు ఎక్కువ మక్కువ చూపిస్తుంటారు. దీన్ని సొమ్ము చేసుకోవడంలో

ఈ నేలకొరిగిన వృక్షసంపదే మట్టి దోపిడీకి నిలువెత్తు సాక్ష్యం

భాగంగా ఆరు నెలలుగా అక్రమంగా మట్టిని తరలిస్తూ రైతుల నెత్తిన రూ. 1.89 కోట్లు భారం మోపినట్లు చర్చ సాగుతోంది.

:దోచేస్తున్నా..దాచేస్తున్నారు..!

రాయలచెరువు చెరువులోని పూడిక మట్టిని సమీప గ్రామాల రైతులు ఎక్కువగా నమ్ముకున్నారు. ఈ నమ్మకాన్ని ఎలా వమ్ము చేసుకోవడానికి

బుట్టదాఖలవుతున్న ఉన్నతాధికారులకు చేస్తున్న ఫిర్యాదులు

కొందరు అక్రమార్కులు తెరలేపారు. మామూళ్ల మంత్రాంగానికి తలవంచిన యంత్రాంగం ఇక్కడి అక్రమాలపై చోద్యం చూస్తోంది. మట్టిని నమ్ముకున్న రైతులే మట్టిని అమ్ముకుంటున్న వారిని ఆశ్రయించాల్సి వస్తోంది. అన్నదాతలకు ఉచితంగా అందాల్సిన పూడిక మట్టిని తమకయ్యే ఖర్చుకంటే రెట్టింపు ధరలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చెరువును అక్రమంగా దోచేస్తున్నా.. అధికారులు దాచేస్తున్న దారుణమిది. రాయలచెరువు చెరువుకు సారూప్యత ఉన్న చెన్నకేశవస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడుతున్న సందర్భంగా ఆలయ నిర్వహకులు టిప్పరుకు రూ. 100 లు వంతున విరాళమివ్వమని అడిగితే కూడా ఇవ్వని దుస్థితి నెలకొందని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ మట్టి తరలింపు అక్రమం కాదని, సక్రమమేనని కొందరు వాదిస్తున్న మిగతా 4 లో....

హత్య కేసులో ఎమ్మెల్యే సమీప బంధువు అరెస్ట్

అనంతపురం మే,14 ప్రభాతవార్త బ్యూరో

ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి,ఎమ్మార్పీఎస్ నేత చిప్పగిరి లక్ష్మీనారాయణను గత నెల 27న గుంతకల్లు పట్టణ శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద టిప్పర్ తో గుద్ది అతి కిరాతకంగా నరికిచంపిన సంఘటన సంచలనం రేపింది.ఈ హత్య కేసులో రోజురోజుకు ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.తీగ లాగితే డొంక కదిలింది అన్న చందంగా పోలీసులు ఒక్కొక్కరిని అదుపులోకి తీసుకుంటూ వస్తున్నారు.గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమీప బంధువు,తమ్ముడి వరస అయిన గుమ్మనూరు నారాయణ ను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అరెస్ట్ చేశారు.పత్తికొండ డిఎస్పి వెంకట రామయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఆయన సొంత గ్రామమైన గుమ్మనూరులో అదుపులోకి తీసుకున్నారు.ఈ హత్య కేసులో ఇప్పటికే సుమారు పదిమందికి పైగా నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది.హత్యకు గుమ్మనూరు నారాయణ ఆర్థిక వనరులు సమకూర్చినట్లు సమాచారం. నారాయణ సెల్ ఫోన్ కాల్ డేటాను పరిశీలించిన పోలీసులు సాంకేతిక కారణాలను పరిగణలోకి తీసుకొని అదుపులోకి తీసుకున్నారు.కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు.ఇదిలా ఉండగా గతంలో నారాయణ గుత్తి టిడిపి ఇన్చార్జిగా పనిచేసి ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు.

కమిషన్ల విషయంలో విభేదాలు : హత్యకు మిగతా 4 లో....

బదిలీల్లో మున్సిపల్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులకు అన్యాయం జరగనుందా?

- దిద్దుబాటు చర్యలకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు స్పందించేది ఎన్నడు.. ?

అనంతపురం, మే 14 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఉపాధ్యాయ బదిలీల్లో తమకు అన్యాయం జరిగే అవకాశం కనిపిస్తోందని బాధిత ప్రధానోపాధ్యాయులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబరు, డిసెంబర్ నెలలో జరిగిన మున్సిపల్ స్కూల్లో పదోన్నతుల్లో పోస్టింగులు వచ్చిన ప్రధాన ఉపాధ్యాయులకు ప్రస్తుత బదిలీల్లో అన్యాయం జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మున్సిపల్ టీచర్ల బదిలీల్లో గందరగోళం నెలకొనే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఆదిలోనే ఈ పొరపాటును రాష్ట్ర విద్యాశాఖ అధికారులు సరిదిద్దకపోతే అడహాక్ కింద పదోన్నతులు పొంది బదిలీలకు గురైన ప్రధాన ఉపాధ్యాయులకు పెద్ద నష్టం సంభవించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే రాబోయే బదిలీల్లో సీనియార్టి ప్రకారం స్కూళ్లు కోరుకునే అవకాశం వీరికి లేకుండా పోతోందని బాధిత ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఉపాధ్యాయ బదిలీల్లో సీనియర్లకు అన్యాయం జరిగే అవకాశం కనిపిస్తోంది. వివరాల్లోకెళ్తే... 2024 సంవత్సరం నవంబర్/డిసెంబర్ నెలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ల నుంచి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పించారు. ఆ విధంగా పదోన్నతి కల్పించినవారికి ఇచ్చిన ఆర్డర్స్ లో అడహాక్ బేసిఎస్‌కింద ఇచ్చినట్లు పేర్కొన్నారు. సంబంధిత ఆర్డర్స్‌లో మళ్లీ జరిగే ఉపాధ్యాయ బదిలీల్లో కచ్చితంగా పాల్గొని ఏస్కూల్ కావాలన్నది స్థలాలు కోరుకోవాలని ఉన్నట్లు తెలియ వచ్చింది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియలో ఇలాంటి వారికి అవకాశం ఇవ్వడం లేదని, విద్యాశాఖ అధికారులు తమకు అనుమతి ఇవ్వడం లేదని బాధిత ప్రధాన ఉపాధ్యాయులు వెల్లగక్కుతున్నారు. ఇదెక్కడి న్యాయం అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీల్లో తమకు అవకాశం కల్పించకపోతే తమకంటే జూనియర్లైన ఉపాధ్యాయులకు మంచి స్కూళ్లు కోరుకునే అవకాశం లభిస్తుందని, తద్వారా తాము నష్టపోతామని బాధిత ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ బదిలీల కోసం ఎన్నాల్లో ఆశతో ఎదురుచూసామని, ఇప్పుడు పరిస్థితి చూస్తే తమకు అన్యాయం జరిగే అవకాశం ఉందని బాధిత ఉపాధ్యాయులు చెప్తున్నారు. ఉదాహరణకు..అనంతపురం జిల్లాలో గత డిసెంబర్‌లో మున్సిపల్ స్కూల్లో పనిచేసే ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లకు అడహాక్ బేసిక్స్ కింద ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పించి ఆ మేరకు ఆర్డర్‌లో పొందుపరిచి పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ ముగ్గురికి ఇప్పుడు అన్యాయం జరిగే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే త్వరలో జరగబోయే ఉపాధ్యాయ బదిలీల్లో ఒక్క అనంతపురం జిల్లాలోనే మున్సిపల్ స్కూళ్లకు సంబంధించి 19 ప్రధానోపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల అర్హులైన ఉపాధ్యాయులు తమకు తోచిన విధంగా స్థానాలు కోరుకునే అవకాశం లభిస్తుంది. ఇదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యను రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులే పరిష్కరించాలి. రాష్ట్రస్థాయిలోనే బదిలీల ప్రక్రియ జరగబోతుందని, ఈ సమస్య విషయంలో మేము ఏమీ జోక్యం చేసుకోలేము అని జిల్లా స్థాయి అధికారులు చెబుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. కావున తక్షణమే రాష్ట్రస్థాయిలో విద్యాశాఖ అధికారులు తగిన చొరవ తీసుకొని ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయ సంఘాల నేతలు కూడా చొరవ చూపాలని బాధిత ప్రధాన ఉపాధ్యాయులు కోరుకుంటున్నారు.

అనుకోని విపత్తు సంభవిస్తే.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్ మే 14 ప్రభాతవార్త

అనుకోని విపత్తు సంభవిస్తే.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలో ఉన్న రాజహంస అపార్ట్మెంట్ లో జిల్లా ఫైర్ శాఖ, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని రాజహంస అపార్ట్మెంట్ లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. అపార్ట్మెంట్లో 77 కుటుంబాలు ఉంటే 400 నుంచి 500 దాకా జనాభా ఉంటుందని, ఇలాంటి స్థలాల్లో మానవ నష్టాలు ఉండే అవకాశాలుంటాయని, అప్పుడు బాంబు పేలితే, ఆ భవనం కూలిపోతే ఏం చేయాలి, సైరన్ మోగినప్పటి నుంచి చివరికి వారు రెస్క్యూ చేసి హాస్పిటల్ కి చేర్చేదాకా వివిధ రకాల డ్రిల్స్ ని మొదట అధికారులు చూపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాక్ డ్రిల్ పట్ల పిల్లలు, యువకులకి అవగాహన రావాలని క్విజ్ పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్డిఆర్ఎఫ్, జిల్లా ఫైర్ సిబ్బంది, వైద్యశాఖసిబ్బంది, పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్

పీఎం సూర్య ఘర్ పథకంకు విరివిగా రుణాల అందించండి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

బ్యాంకర్లతో సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి

పీఎం సూర్య ఘర్ పథకానికి ఎస్సీ ఎస్టీ, బిసి వర్గాలకు విరివిగా రుణాల అందించాలని శ్రీ సత్యసాయి జిల్లాకలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన 2025-26 ఆర్థికసంవత్సరమునకు సంబంధించి లక్ష్యసాధన ప్రగతిపై బ్యాంకర్లు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీ క్షసమావేశం నిర్వహించారు. జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయంచేసుకొని అర్హులైన వారికి రుణాలు మంజూరుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన వారికి స్టాండప్ ఇండియా పి ఎంఈజిపి, చేనేతకార్మికులకు రుణాలకు అందజేయాలని తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం దరఖాస్తుల గురించి సమావేశాన్ని నిర్వహించేందుకు ఎమ్మెల్యేలు, ఆర్డీఓ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డీఈఈలు, తహశీల్దార్లు, ఏపీఎం, మెప్మా మరియు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈప్రక్రియ అంతా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రుణాలు 7054 కోట్లు మంజూరు చేయడం జరిగింది. మొత్తం వ్యవసాయ రుణాలలో 9772 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ క్రింద 1245 కోట్లు, ప్రాధాన్యత రంగాల పైన 11282 కోట్లు, మొత్తం రుణాలు 11870 కోట్ల లక్ష్యంగా,14168 కోట్లు మంజూరు చేయడం జరిగిందని. ముద్ర రుణాల మొత్తం 495 కోట్ల లక్ష్యంగా 534 కోట్లు మంజూరు చేయడం జరిగిందని. లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. అర్హత కలిగిన కౌలు రైతులకు, వ్యవసాయ రంగంలో డ్రోన్ ద్వారా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. అనంతరం లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా వార్షిక ప్రణాళిక 202526 పుస్తకమున్ని జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి, రోహిత్ అగర్వాల్, గంగాధర్ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, ఎల్ డి ఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిక్కీ ప్రతినిధి వెంకట్ రమణగిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ బ్యాంకు మేనేజర్లు, నాబార్డ్ మేనేజర్ అనురాధ ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లీడ్మెట్ వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

గవర్నర్, మంత్రి లోకేష్ పర్యటనలో ఎలాంటి లోటు రానివ్వద్దు

- స్నాతకోత్సవాన్ని విజయవంతం చేద్దాం - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, మే 14 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ 14వస్నాతకోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్రగవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పర్యటనలో ఎలాంటి లోటు తలెత్తకుండా ఏర్పాట్లు చూడాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు సూచించారు. స్నాతకోత్సవ ఏర్పాట్లపై జెఎన్‌టియుఏ సమావేశ మందిరంలో విసి సుదర్శన్‌రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ నెల 17న నిర్వహించనున్న స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తోపాటు, రాష్ట్రవిద్యాశాఖమంత్రి నారా లోకేష్‌లు హాజరు కానున్నారన్నారు. అదే విధంగా కాన్పూర్ ఐఐటి రిటైర్డ్ ఆచార్యులు ఎఆర్ మాధవ్ రానుండగా గౌరవ డాక్టరేట్‌ను డా.సత్య నారాయణ చావాకు అందించడం జరుగుతుందన్నారు. స్నాతకోత్సవం గురించి ఏర్పాపు చేసిన కమిటీలు పూర్తి స్థాయిలో ఆయా విభాగాలను ఎలాంటి లోటులేకుండా చూడాలని సూచించారు. స్నాతకోత్సవంలో పిహెచ్‌డి పట్టాలు, గోల్డ్ మెడల్స్ అందించను న్నామని, వాటిని అందుకునే విద్యార్థులు ఉదయం 9:30లోపు ఆడిటోరియంకు చేరుకోవాలని సూచించారు. సమావేశంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, విసి ఓఎస్‌డి దేవన్నతోపాటు పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 14-05-2025 PM 11:09 Page 1

ప్రణాళికలు సిద్ధం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే పి.ఏ, కమిషనర్.

హిందూపురం టౌన్ మే 14 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 92.50 కోట్ల రూపాయలు విధులు విడుదల చేసిన క్రమంలో హిందూపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సచివాలయ ఉద్యోగులకు హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ వీరయ్య, హిందూపురం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తెలిపారు. బుధవారం హిందూపురం మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, అమినిటీస్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా వార్డులలో ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి ప్రతి వార్డు సందర్శించి వార్డుల్లో ప్రజలు అత్యవసరమైన రహదారులు మురికి కాలువలు ఏర్పాటు చేసేందుకు నివేదికను అందించాలని, గతంలో 66 కోట్లతో ఇప్పటికే ప్రతిపాదనలు అన్నీ వార్డులలో ఉన్నాయని అయితే గత ఆరు సంవత్సరాలుగా కొన్ని వార్డులలో ఇతర నిధులతో ఇప్పటికే రోడ్డు పూర్తి అయి ఉంటే వాటిని మినహాయించి కొత్త వాటికి ప్రతిపాదనలు చేయాలని పేర్కొన్నారు. అమినిటీస్ కార్యదర్శులు ప్రతి వార్డుకి వెళ్లి రోడ్లు కాలువలు విధి లైట్లు వంటివి ప్రతిపాదనలో తెలుపాలని తెలిపారు.

ఏపీఆర్ఎస్ ఫలితాల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు

కంబదూరు, మే 14, ప్రభాతవార్త

గౌతమి నవ్య

కంబదూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినీలు బుధవారం విడుదలైన ఏపీ గురుకుల విద్యాలయ సంస్థ (ఏపీ ఆర్ ఎస్) 5 వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాల్లో ప్రత్యేక ప్రతిభ చాటారు. గౌతమి 100 మార్కులకు గాను 94 మార్కులు స్టేట్ ర్యాంక్ (34) , కావ్య 86 మార్కులు , 494 స్టేట్ ర్యాంకు తో ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు . ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ గురుకుల ప్రవేశ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం పట్ల విద్యార్థినిలను పలువురు అభినందిస్తున్నారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మీ, హనుమంత రాయుడు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే గత కొద్ది రోజుల క్రితం విడుదలైన అంబేద్కర్ గురుకుల ఫలితాల్లో కూడా వీరు ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే.

ఫారం వరి గడ్డి వేలంపాట ఏడిఏ నారాయణ నాయక్

కనేకల్లు, మే 14 ప్రభాతవార్త

ఏడిఏ నారాయణనాయక్

కనేకల్ మండలంలోని 72.5 ఎకనముల సంబంధించిన 2024.25 చెందిన వరిగడ్డిని బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ వరి విత్తన ఉత్పత్తి కేంద్రం ఏడిఏ నారాయణనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఏ నారాయణ నాయక్ మాట్లాడుతూ మే 20వ తారీఖున మధ్యాహ్నం 12 గంటలకు కనేకల్ వరి విత్తన ఉత్పత్తి కేంద్రం ఆవరణలో వరిగడ్డి వేలంపాట నిర్వహిస్తున్నామని అన్నారు ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు అసిస్టెంట్ డైరెక్టర్ ఫారం ఎస్ఎస్ఎంఎఫ్ సేల్ ప్రొసీడ్ వారి పేరు మీద ధారావత్త సొమ్ముగా లక్ష రూపాయలు బ్యాంకు నుండి డిడి సమర్పించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు. వేలంపాట ప్రారంభమైన తర్వాత ఎటువంటి సంప్రదింపులు పాటించిన వారిని అనర్హులుగా ప్రకటిస్తామన్నారు. వేలంపాట కాయం అయినవెంటనే ధారావత్ డబ్బు మినహాయించి మిగిలిన డబ్బును నగదు రూపంలో గానీ డిడి రూపంలో గానీ చెల్లించాలన్నారు నిబంధనలు అతిక్రమించినచో వేలంపాట హక్కులను రద్దుచేసి దారావత్ సొమ్ము కూడా తిరిగి వాపసు ఇవ్వము అన్నారు. గమనిక ఈ వేలంపాటలో పాల్గొనదల్చిన వారు ఈనెల 20వ తారీకు వ్యవసాయ వరి విత్తన ఉత్పత్తి కేంద్రం నందు లక్ష రూపాయలు దారావతు డబ్బులు డిడి రూపంలో మాత్రమే అందించాలన్నారు.

కరెంటు షాకా సహజ మరణమా అధికారులే తేల్చాలి

కనేకల్లు, మే 14ప్రభాతవార్త

కణేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామం నివాసి అయిన హరిజన యెల్లప్ప (70) విద్యుత్ శాఖ గురై మృతి చెందినట్లు డిప్యూటీ తాసిల్దార్ విశ్వ నాథ్ తెలిపారు. సందర్భం గా డిటి విశ్వనాథ్ మాట్లాడు తూ బుధవారం ఉదయం తమ కొట్టమునకు జమ్ము కోయడానికి వేదవతి హగిరి దగ్గర గల వంకలోకి వెళ్లి విద్యుత్ షాక్‌కుగురై అక్కడక్కడే మృతి చెందాడు అన్నారు . మృతుడు ఎల్లప్పకు 5మంది సంతానం కలరు. 2 కుమారులు,3 కుమార్తెలు వీరంద రికి వివాహం అయినది తెలిపారు. ఇదేవిషయాన్ని విద్యుత్ ఏయిని అడగగా కరెంటు షాక్ కొట్టడానికి దగ్గర్లో ఏ విధమైన ఆధారాలు లేవని గడ్డి కోయడం వలన ఎండకి ఇలా జరిగింటాదని ఆయన తెలిపారు. ఇలా అధికారులు విద్యుత్ షాకు అని. విద్యుత్ షాకు కాదని చెప్పడం గమనర్హం.

ఎమ్మెల్యే కూతురు పెళ్లి పత్రికలు పంపిణీ చేసిన నాయకులు

బ్రహ్మసముద్రం మే 14 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమీలినేని సురేంద్రబాబు కూతురు చరిత వెడ్స్ రాహుల్ ఆదిత్య పెళ్లి అనంతపురంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న పెళ్ళికి పడమటి కోడిపల్లి తెదేపా నాయకులు పెళ్లి పత్రికలు పంపిణీ కార్యక్రమం గ్రామంలో నిర్వహించి పేరుపేరునా ప్రత్యేక ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో బసవరాజు మల్లికార్జున శంకర్ గౌడ్ చంద్రశేఖర్ చెన్నామల్ల పరమేష్ తదితరులు నాయకులు గ్రామంలో పెళ్లి పత్రికలు పంపిణీ చేసి ఆహ్వానం పలికారు.

పెళ్లి పత్రికల పంపిణీ చేస్తున్న దృశ్యం

ఐసీడిఏస్ పౌష్టికాహార లెక్కలపై విచారణ

కంబదూరు, మే 14, ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తల రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

కంబదూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో 2020 సంవత్సరం కరోనా సమయంలో పిల్లలు, గర్భిణి, బాలింతలకు పంపిణీ చేసిన పౌష్టికాహార కిట్లల్లో అవినీతి జరిగినట్లు గతంలో ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో కళ్యాణదుర్గం ఆర్డీవోగా పనిచేసిన నిషాంత్ రెడ్డి విచారణ అధికారి హోదాలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పౌష్టికాహార

విచారణకు హాజరైన అంగన్వాడి కార్యకర్తలు

సీనియర్ సిడిపిఓ లతో చర్చిస్తున్న ఆర్జేడీ రోహిణి, పిడి శ్రీదేవి (ఫైల్ ఫోటో)

పంపిణీ గణాంకాలలో తేడాలుఉన్నట్లు ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. సిడిపిఓలు, సూపర్వైజర్లు ,గుత్తేదారులు కలిసి నఖిలి అక్విడెన్సులు సృష్టించడం వల్ల లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయినట్లు ఆర్డిఓ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ నివేదికను ఆధారంగా చేసుకుని కంబదూరు మండల కేంద్రంలో బుధవారం బాలికల వసతి గృహం నందు కర్నూలు ఆర్జేడీ కార్యాలయం సూపరింటిండెంట్ మంజుల వాణి ,సీనియర్ అసిస్టెంట్ షేక్షావలిలు అంగన్వాడీ కార్యకర్తలకు సంబంధించి పౌష్టికాహారం పంపిణీచేసిన రికార్డులను సూపర్వైజర్ల సహాయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టారు. ఈవిచారణకు గతంలో కంబదూరు సిడిపివోలుగా పనిచేసిన వనజ అక్కమ్మ , వరలక్ష్మిలు హాజరయ్యారు. కొద్ది నెలల క్రితం ఇదే అంశంపై కర్నూలు ఆర్జేడి రోహిణి సిడిపిఓ లను పిలిపించి చర్చించినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా కర్నూలు ఆర్జేడీ కార్యాలయం అధికారులు మాట్లాడుతూ ఆర్జేడీ రోహిణి ఆదేశాల మేరకు రికార్డులను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కంబదూరు తో పాటు మడకశిర, గుత్తి, తాడిపత్రి, హిందూపురం, పెనుగొండ ,కదిరి పశ్చిమ , కదిరి తూర్పు ప్రాజెక్ట్‌ల పరిధిలో రికార్డులు పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. సిడిపిఓలు మాట్లాడుతూ కోవిడ్ 19కరోనా సమయంలో జరిగిన పౌష్టికాహార పంపిణీలో ఎటువంటి అవినీతికి పాల్పడలేదని చెబుతున్నారు. అయితే తుదినివేదికపై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారు అనేది వేచిచూడాల్సి ఉంది.

ఉపాధిహామీ సిబ్బందికి అవగాహనకల్పించిన ఎంపిడిఓ

బ్రహ్మ సముద్రం మే 14 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మండల కేంద్రం నందు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ నందకిషోర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిబ్బందికి సూచిస్తూ గ్రామాల యందు ప్రజలు వలసలు పోకుండా పనులు కల్పించాలని.అదేవిధంగా వేసవిసీ జన్ కావున వీలైనంత మంది కూలీలతో పనులు చే పట్టి క్రొత్త పనులకు ప్రతి పాదాలు సిద్ధం చేయాలని నూతనంగా ఆర్టికల్చర్ హౌసింగ్ స్కీములను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ నంద కిషోర్. ఈ సి జయ ప్రకాష్.టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వేపులపర్తిలో శరవేగంగా రిసర్వే పనులు

బ్రహ్మసముద్రం మే 14 ప్రభాతవార్త

రీ సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వేను మండలంలోని వేపులపర్తి గ్రామంలో శరవేగంగా నిర్వహిస్తున్నారు రైతుల తమ వాడ్డులను చూపించి తమ భూమిని దగ్గరుండి ఫ్రీ సర్వే చేయించుకొని భూ సమస్యలు రాకుండా పరిష్కరించుకోవాలని వీఆర్వో హనుమేష్ రైతులకు సూచించారు.

శక్తి" యాప్ ఆవశ్యకత పై అవగాహన

పుట్టపర్తి రూరల్ మే 14 ప్రభాత వార్త

శక్తి యాప్‌ను చూపుతున్న అంగన్వాడి కార్యకర్తలు

శ్రీ సత్య సాయి జిల్లాలో శక్తిటీం బృందాలు జిల్లా వ్యాప్తంగా శక్తి యాప్ పై మహిళలకు బాలిక లకు విస్తృతంగా అవగాహన కార్యక్ర మాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. బుధవారం జిల్లా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,మహిళా డిఎస్పి ఆదినారాయణ పర్యవేక్షణలో పుట్టపర్తి లోని శక్తి టీం బృందాలు, అంగనవాడి వర్కర్లుకు, మహిళలు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని , అవగాహన కల్పించారు. మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

డి. హిరేహాళ్ మే 14 (ప్రభాతవార్త)

డి.హిరేహాళ్ మండలం పులకుర్తి గ్రామ శివారులో 7 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి చెప్పారు. బుధవారం డి. హిరేహాళ్ మండలంలో చేపట్టిన తనిఖీల్లో భాగంగా తమకు అందిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న ప్రాంతాలకు తమ సిబ్బందితో వెళ్లి రెండు వేరువేరు ప్రదేశాలలో పేకాట రాయుళ్లు ఏడు మందిని పట్టుకోవడం జరిగిందని ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి పేక ముక్కలతో పాటు వారి నుండి రూ. 8050 లు నగదు ను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు. పేకాటరాయుళ్లను అరెస్టు దాడిలో తమ సిబ్బంది సిబ్బంది ధనుంజయ, రంగారెడ్డి, రామాంజనేయులు, నాగరాజు పాల్గొన్నారని ఎస్ ఐ చెప్పారు.

భక్తుల కోలహాల మధ్య హనుమద్ వాహనోత్సవం

హనుమద్ వాహనోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి. హిరేహాళ్ మే 14 (ప్రభాతవార్త)

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప హనుమద్ వాహనోత్సవం ఉత్సవాల్లో పాల్గొన్నారు. బుధవారం వైశాఖ బహుళ విదియ సందర్భంగా రాయదుర్గం పట్టణంలో కోటలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా ఆలయ ధర్మకర్త గాజుల వెంకటేశులు ఆధ్వర్యంలో హనుమద్ వాహనోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీవారి ఆలయ ధర్మకర్త ఆహ్వానం మేరకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఆ సేవా సమితి న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, సభ్యులు మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, పూజారి తిప్పయ్య, పైతోట ముత్తప్ప నియోజకవర్గంలోని వాల్మీకి సోదరులు తదితరులతో కలిసి హనుమద్ వాహనోత్సవం ఉత్సవాల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. కోటలో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 17న జరగనున్న నేపథ్యంలో ప్రతిరోజు శ్రీవారికి వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం సాంప్రదాయబద్ధంగా ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా నిర్వహించిన శ్రీమద్ హనుమానోత్సవం కార్యక్రమం శ్రీవారి ఆలయం నుండి వినాయక సర్కిల్ మీదుగా లక్ష్మీబజార్ లోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం వరకు ఉత్సవాల ఊరేగింపు చేపట్టారు. ఈ ఉత్సవాల్లో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు స్వామివారికి మొక్కులు తీర్చుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. హనుమద్ వాహనోత్సవం కార్యక్రమంలో వాల్మీకి సామాజిక వర్గం తో పాటు బంజార సామాజిక వర్గం, వడ్డర్లు, ముదిరాజు, దొమ్మర సంఘాల సభ్యులతో ఈ ఊరేగింపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, హనుమంతరాయుడు, భక్తులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు వేలం

డి. హిరేహాళ్ మే 14 (ప్రభాతవార్త)

రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో పొజిషన్ ఎక్సైజ్‌కు సంబంధించిన వివిధ రకాల నేరాల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు రాయదుర్గం సీఐ వెంకటరమణ తెలిపారు. బుధవారం ఆయన ఓ ప్రకటన ద్వారా వివరిస్తూ నియోజకవర్గంలోని డి. హిరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు, గుమ్మగట్ట మండలాల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఉన్న ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం వేస్తున్నట్లు సి ఐ చెప్పారు. ఈ బహిరంగ వేలం ఆయా స్టేషన్ల పరిధిలో ఈనెల 17న ఉదయం 11 గంటలకు పలు నేరాల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేయడం జరుగుతుందని వేలంలో పాల్గొనదలచిన వ్యక్తులు రూ. 1000లు ప్రవేశ రుసుము చెల్లించి ఆధార్ కార్డుతో పాల్గొనాలని సీఐ ప్రకటనలో సూచించారు.

కర్ణాటక మద్యం సీజు పలువురు అరెస్ట్

పుట్టపర్తి రూరల్ మే 14 ప్రభాత వార్త

నిందితులతో పోలీసు అధికారులు

కర్ణాటక మద్యం విక్రయిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు పుట్టపర్తి ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అనంతపురం వారి ఆదేశాల మేరకు, పుట్టపర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం దాడులు నిర్వహించగా, నల్లమాడ మండల కేంద్రంలో ముందస్తు సమాచారం మేరకు డేగల జనార్ధన్ హోటల్లో తనిఖీలు నిర్వహించగా, 63 కర్ణాటక మద్యం టెట్ర ప్యాకెట్లను సిజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ కేసు చేదింపు క్రమంలో అతని భార్య లక్ష్మి, బాబావలి, వినోద్, వెంకటరమణ లతో కలిసి కొంతమంది సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడంతో పాటు మా వీధులకు ఆటంకం కల్పించారు. అందువలన వారిపై నల్లమాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైసీఐ నాగరాజు హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు, ప్రసాద్ ,నాగభూషణం, పోలీసులు అల్లా బకాష్, నరసింహారెడ్డి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

గరీబ్ క ధర్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదవారి పెళ్లికోసం నిత్యావసర సరుకులు పంపిణీ

అనంతపురం కల్చరల్, మే 14 ప్రభాతవార్త

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం పట్టణంలోని గరీబ్ క ధర్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ఇద్దరు ముస్లిం బీదవారి పెళ్లి కోసం పెళ్లికి కావలసని నిత్యావసర సరుకులను వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతి థులుగా దిశా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి మహబూబ్ భాష, టౌన్ మేయర్ వసీం, కార్పొరేటర్లు ఇసాక్ రహంతుల్లా, మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గరీబ్ క ధర్డ్ అనే పేరుతో ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి సమాజంలోని పేదవారికి సహాయం చేసి వారిని ఆదుకోవడం అనేది గొప్ప విషయమని ట్రస్ట్ ప్రెసిడెంట్ హాజీ జిలాన్ భాష, వైస్ ప్రెసిడెంట్ మసూద్ ఖాన్, షేక్షావలి, బిర్యానీ సాదిక్, షామీర్, ఖాజీ జావిద్ సాబ్‌లే చేస్తున్న సేవలను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో సమాజంలో వీరు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ, ప్రింట్ మీడియా వారికి ట్రస్ట్ ప్రెసిడెంట్ హాజీ జిలాన్ భాష, పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యక్రమానికి హాజరవుతున్న డిఎస్పీ మహబూబ్ భాష,

ఉరవకొండలో ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్, మిఠాయిల పంపిణీ

ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకల దృశ్యం

అంబేద్కర్ నగర్ లో జరిగిన కేక్ కటింగ్ దృశ్యం

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 60వ జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ 1994లో రాజకీయాల్లోకి అరంగేట్రం చేసిన పయ్యావుల కేశవ్ ఏడుసార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఐదు సార్లు విజయం సాధించారని కొనియాడారు. అనుక్షణం నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచించే పయ్యావుల కేశవ్ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేవలం 10నెలలకాలంలోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నతపదవులు అలంకరించి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ నాయకులు ఎన్.విజయ భాస్కర్, మోపిడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, రేగాటి నాగరాజు, ప్యారం కేశవానంద, ఎర్రగుంట్ల వెంకటేష్, పి.రాజేష్, ఈడిగ వేణుగౌడ్, ఖాదర్ భాషా, సుంకన్న, గోపాల్, బోను, శ్రీనివాసులు, సుదర్శన్, సూరీ, నారాయణస్వామి, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ నగర్ లో: పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహం కూడలిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.వరప్రసాద్, వార్డు సభ్యుడు ఎం.రామాంజి నేయులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో రైతు సదస్సు

పుట్టపర్తి రూరల్ మే 14 ప్రభాతవార్త :

పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి గ్రామంలో వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతు సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెనుగొండ డివిజన్ సహాయ సంచాలకులు స్వయం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సదస్సులు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో మెరుగైన శివాలయం అందించడానికి ఉపయోగపడతాయన్నాడు. కళాశాల అసోసియేట్ తిరుపతి ప్రొఫెసర్ పి గణేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు ఎలా అందజేయాలో ప్రయోగాత్మకంగా అర్థమవుతుందన్నారు. తద్వారా రైతుల దురద గతిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె రామసుబ్బయ్య, జిల్లా డిప్యూటీ సీఈవో లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రామంలోని రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అధికారులకు ఆధునిక విధానాన్ని తెలుపుతున్న విద్యార్థులు

పరీక్షలు సజావుగా నిర్వహించండి డిఆర్ఓ విజయ సారథి

పుట్టపర్తి(కల్చరల్) మే 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను లను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ విజయ సారథి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఏపీఓఎస్ఎస్ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో విద్యాశాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈవో కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూమే నెల 19వ తేదీ నుండి 24 తేదీ వరకు జరగబోవు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా జాగ్రత్తగా మీకు కేటాయించిన విధులు సక్రంగా నిర్వర్తించాలని తెలిపారు.మే 2025 (పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల కు 34 సెంటర్స్‌లో విద్యార్థులు 6269) + (ఏపీఓఎస్ఎస్ 07 సెంటర్స్ లో పదవ తరగతి విద్యార్థులు 391 మరియు ఇంటర్ ఏపీఓఎస్ఎస్ 04 సెంటర్స్ లో విద్యార్థులు 787) సెంటర్ మొత్తం విద్యార్థులు 7056 మంది విద్యార్థులు పరీక్షలు రాయునన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 .45 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారువిద్యార్థులకు త్రాగునీటి, ఫస్ట్ ఎయిడ్ సెంటర్, పరీక్షల సమయంలో ఎ విద్యార్థి కూడా సెల్ ఫోన్లు తీసుకొని రాకూడదని, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి జిరాక్స్ షాపులు అనుమతించబడవన్నారు. పటిష్టమైన బందోబస్తు ద్వారా పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ ఉండే విధంగా విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ సార పరీక్షలు ఆధారంగా ఎరువుల వినియోగంపై శిక్షణ

భూసార పరీక్షల అధికారి మాట్లాడుతున్న దృశ్యం

బెలుగుప్ప, మే 14 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో ప్రాథమిక సహకార వ్యవసాయ కార్యాలయంలో బుధవారం భూసార పరీక్ష ఆధారంగా రై

03ATP14_03ATP14.qxd 14-05-2025 PM 11:43 Page 1

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులపై వివక్ష చూపుతున్న ప్రభుత్వం

అనంతపురం న్యూటౌన్, మే 14 ప్రభాతవార్త

ప్రస్తుతము జరగబోయే ఉపాధ్యాయుల బదిలీలలో ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇన్ సర్వీస్‌లో బిఇడి చేస్తున్న ఉపాధ్యాయులపై ప్రభుత్వ ము వివక్షత చూపుతోందని బాధిత ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన సౌకర్యం ప్రకారం ఉన్నత ప్రమోషన్ కోసం ఇన్ సర్వీస్‌లో బిఇడి చేస్తున్న ఉపాధ్యాయుల హక్కులు కాలరాస్తూ వారి పనిచేసే స్థానాన్ని క్లియర్ వేకెన్సీగా ఈ బదిలీలలో చూపడం జరిగింద న్నారు. దీనివల్ల 8 సంవత్సరాల నుండి పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఆ స్థానంలో 8 సంవత్సరాలు పూర్తి కాకున్నా, పూర్తి అయినా, రేషనైలైజేషన్‌కు గురి అవుతున్న ఉపాధ్యాయులకు బదిలీలలో అవకాశం కల్పించకుండా వారి స్థానాలను క్లియర్ వేకెన్సీ చూపడం వల్ల బదిలీలలో నష్ట పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ప్రభుత్వం వారి స్థానాలను క్లియర్ వేకెన్సీగా చూపకుండా వారి స్థానాలలోనే గతంలో మాదిరి కొనసాగిస్తూ 8 సంవత్సరాలు పూర్తి అయిన వారికి, రేషనలైజేషన్‌కు గురి అయిన వారికి ప్రస్తుత బదిలీలలో అవకాశం కల్పిస్తూ.. వారి స్థానంలో అందుబాటులో ఉన్న మిగులు ఉపాధ్యాయులను, ఎంటిఎస్ ఉపాధ్యాయులను నియమించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిఇఒ ఎం.ప్రసాద్ బాబుకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ రమణారెడ్డి, ఎస్.రామా ంజనేయులు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, ఎస్‌టియు నాయకులు సురేష్ కుమార్, మల్లికార్జున, ఉపాధ్యాయులు రామన్న, ఓబన్న, ఆదినారాయణ, మురళి, సుమలత, సరోజ బాయ్, పెద్దన్న, మేరీలత, చంద్రశేఖర్, మహేష్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డిఇఓకు సమస్యలను తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

రైతు బాంధవుడు వైఎస్ఆర్ ఉచిత విద్యుత్‌కు 21 ఏళ్లు

- వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి

అనంతపురం సిటీ, మే 14 ప్రభాతవార్త

.రైతు బాంధవుడిగా దివంగత మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చరిత్రలో నిలిచారని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్ణు అందిస్తూ దివంగ త ముఖ్యమంత్రి వైఎస్ఆర్ తొలి సంతకం చేసి 21 ఏళ్లు గడిచిన సందర్భాన్ని పురస్కరిం చుకుని జిల్లా వైసిపి కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానేత డాక్టర్ వైఎస్ఆర్ సుదీర్ఘపాదయాత్రలో రైతుల కష్టాలు, రైతుల ఆత్మహత్యలు ఘటనలను చూసి వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్‌ను అందిస్తానని భరోసా ఇచ్చార న్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్‌ను అందిస్తే వైర్లపై బట్టలు ఆరేసుకోవాలంటూ చంద్రబాబు నాయుడు అపహాస్యం చేసినప్పటికీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి హోదాలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తొలి సంతకం ఉచిత విద్యుత్‌పై చేయడమే కాక తన హయాంలో ఆ పథకాన్ని కొనసాగించారన్నారు. నేటికీ ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో రైతాంగానికి ఉచిత విద్యుత్ అందు తోందంటే అది వైఎస్ఆర్ ఘనత మాత్రమే అన్నారు. తండ్రి స్ఫూర్తితో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సైతం తొలి సంతకం అవ్వాతాతల పింఛన్ల పెంపుపై చేసి ఐదేళ్లలో చెప్పిన మాటను నిలుపుకుని తొలి సంతకానికి వన్నె తెచ్చి, తండ్రి పాలనకు స్ఫూర్తిగా నిలిచార న్నారు. నేడు చంద్రబాబు మెగా డిఎస్సీ పేరిట తొలి సంతకం చేసి నిరుద్యోగులను దగా చేసి తొలి సంతకానికి విలువ లేకుం డా చేశారన్నారు. నేడు రాష్ట్రమంతా మరోమారు రాజన్న రాజ్యం రావాలంటూ ఆకాంక్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మైనా ర్టీ విభాగం జిలాత్లు అధ్యక్షులు సైఫుల్లా బేగ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోబిళేసు, వైసిపి నేతలు గౌస్‌బేగ్, కొర్రపాడు హుసేన్‌పీరా, మల్లెల వేణుగోపాల్, అంజి, వెంకటకృష్ణ, దేవాంగం రామయ్య, అనిల్ కుమార్‌గౌడ్, పురుషో త్తంరెడ్డి, నారాయణరెడ్డి, జావిద్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కేక్‌ను కట్ చేస్తున్న ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి

సైనిక్ స్కూల్‌కు అనుమతులు మంజూరు

- శ్రీరామా విద్యా సంస్థల చైర్మన్ తులసీ విష్ణుప్రసాద్ వెల్లడి

అనంతపురం న్యూటౌన్, మే 14 ప్రభాతవార్త

సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అనుమతులు మంజూరైనట్లు శ్రీరామ విద్యా సంస్థల చైర్మన్ కొలసాని తులసీ విష్ణుప్రసాద్ తెలిపారు. బుధవారం నగరంలోని అపుస్మా జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..77 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న శ్రీరామా రూరల్ విద్యాసంస్థలు నేడు కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ వారిచే గుర్తింపు పొందిన శ్రీరామ రూరల్ సైనిక్ స్కూలుగా మార్పు చెందినందుకు చాలా సంతోషకరంగా ఉందన్నారు. భారతదేశం మొత్తం మీద మొదటిసారి 33 సైనిక్ స్కూల్స్, రెండవసారి వచ్చిన 42 సైనిక్ స్కూల్స్ మొత్తం మీద ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో ఉన్న సుమారుగా 120 పైగా పాఠశాలలో మా శ్రీరామా రూరల్ సైనిక్ స్కూల్ కూడా ఒకటిగా ఉన్నందుకు మేము ఎంతో సంతోషిస్తున్నాము అన్నారు. సైనిక పాఠశాలకు తగ్గట్టుగా రాబోయే రోజులలో మా పాఠశాలలో అనేక మార్పులు జరుగుతున్నాయన్నారు. అంతే కాకుండా గత 76 సంవత్సరాల నుండి టెక్నికల్‌గా, నైపుణ్యాల పరంగా అనేక మార్పులు సంతరించు కున్నాయన్నారు. అందరి కంటే ముందుగా 1987లోనే మా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రవేశపెటడం జరిగిందన్నారు. అలాగే గత 6 సంవత్స రాల నుండి మాపాఠ శాలలో కేంద్ర ప్రభుత్వం వారిచే నిర్వహిచబడుతున్న నీతి అయోగ్ నుండి ఎటిఎల్ ల్యాబ్ నిర్వహించబడు తుందన్నారు. ఈ ల్యాబ్‌లో రోబో టిక్స్, డ్రోన్, 3డీ ప్రింటి ంగ్, కోడింగ్, ఎఐ మొదలగు విషయములలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మా పాఠశాలలో మ్యాథ్స్ ల్యాబ్, స్మార్ట్ ల్యాబ్, విశాల మైనటువంటి లైబ్రరీ నిర్వహించుచున్నామన్నారు. మా విద్యార్థులు ఎటిఎల్ వారు నిర్వహించే అనేక పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబర చడం జరుగుతుందన్నారు. అలాగే పిల్లలందరిని ఆల్రౌండర్స్‌గా తీర్చిదిద్దుటకు మా పాఠశాలలో ఎన్‌సిసి, క్రీడలను నిర్వహిస్తూ జాతీ య స్థాయిలో అనేక బహుమతులు పొందడం జరిగిందన్నారు. మా విద్యార్థులు ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవడం, యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమాలన్నింటి వల్ల విద్యార్థులను ఉత్తమ పౌరులు గా, సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దడం మా శ్రీరామా రూరల్ సైనిక్ పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో అపుస్మా రాష్ట్ర నాయకులు కుసుమ పుల్లారెడ్డి పాల్గొన్నారు.

అనుమతులను చూపుతున్న చైర్మన్ తులసి విష్ణు ప్రసాద్, కుసుమ పుల్లారెడ్డి

అర్చకుల సమస్యలపై స్పందించండి

అర్చక సమాఖ్య అధ్యక్షులు వైపి ఆంజనేయులు

అనంతపురం వైద్యం మే 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో అర్చకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై దేవాదాయశాఖ అధికారులు స్పందించి పరిష్కరించాలని అర్చక సమాఖ్య అధ్యక్షులు వైపి ఆంజనేయులు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అర్చకుల ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో ఆయన పాల్గొని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు ని కలసి ప్రధానంగా యాడికి మండలంలోని అర్చకులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి అర్చకుల సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి రాఘవులు మాట్లా డుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా వెలసిల్లాలని ఆర్థిక కారణాల తోనే మతమార్పిడులు జరుగుతున్నాయని దేవాలయాలను సందర్శించే భక్తులకు అర్చకులు హిందూ సనాతన ధర్మం గురించి వివరించి వారిలో భక్తి భావాన్ని పెంపొం దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చక సంఘ ప్రతినిధులు తిరుపతయ్య, మల్లికాముల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కొమందూరు మారు తి ప్రసాద్, శ్రీనివాసులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు గురప్ప, యాడికి దినేష్, చంద్రశేఖర్ భోగినేపల్లి, హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రమణబాబు , జిల్లా కార్యదర్శి విశ్వనాథరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

అర్చక సమాఖ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా అర్చకులు

రిటైర్డ్ డీఈఓ మృతి - నివాళులు అర్పించిన ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, మే 14 ప్రభాతవార్త

మాజీ జిల్లా విద్యాశాఖాధికారి శెట్టేల ఆనంద మూర్తి (74) అనారోగ్యంతో బుధవారం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన స్వగ్రామం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం ములకలేడు. ఆయన భార్య 2008లో మరణించారు. ఈయనకు ముగ్గురు కుమారులు ఉన్నారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు వారి భౌతిక కాయాన్ని తరలిస్తారని, గురువారం ఉదయం ములకలేడులో అంత యక్రియలు జరుగుతాయని ఆయన పెద్దకుమారుడు టీచర్ మల్లికార్జున తెలిపారు. అనంతపురంలోని అరవింద నగర్‌లో గల ఆనంద మూర్తి స్వగృ హం వద్దకు ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హమునంత రావు, జిల్లా ఉపాధ్యక్షులు వై.రామన్న వెళ్లి ఎంఇఎఫ్ తరపున కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదేవిధంగా పలువురు విద్యాశాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఆనందమూర్తి 1980లో జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగాన్ని ప్రారంభి ంచి, 1996 -2004 వరకు పరిషత్ విద్యాధికారిగా పనిచేశారు. తరువాత 2004 - 2006 వరకు అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి గా పని చేశారు. ఆ తర్వాత ఐటిడిఎ, ఎస్‌సిఈఆర్‌టిలలో పనిచేసి 2008లో పదవీ విరమణ పొందారు.

రిటైర్డ్ డిఇఓ ఆనందమూర్తి (ఫైల్)

నివాళులు అర్పిస్తున్న ఎంఈఎఫ్ నాయకులు

ప్లాస్టిక్ వాడకం కారణంగా ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువ

- జూన్ నుండి పామిడిలో ప్లాస్టిక్ కవర్ల నిషేదం - ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడి

- వ్యాపారులకు ప్లాస్టిక్ వినియోగం ద్వార ఎదురయ్యే పరిణామాలపై అవగాహన

పామిడి, మే 14 ప్రభాతవార్త

ప్రస్తుత తరుణంలో ప్లాస్టిక్ కారణంగా ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువ అని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ తేజోష్ణ, కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో బుధవారం వ్యాపారస్థులకు ప్లాస్టిక్ వాడకం కారణంగా ఎదురయ్యే పరిణామాలపై అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్ భూమి లోనే కాకుండా నీటిలోనూ కరగదని ఒకవేల దాన్ని కాల్చివేసినప్పటికీ వెదజల్లేన్న విషవాయువుల ఫలితంగా ప్రాణాంతకమైన వాధులు సంభవిస్తాయని పశు వులు తింటే అనతికాలంలోనే అంతరించిపో తాయని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల వాడకం ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని అయితే దాని పర్యావసా నం మాత్రం పర్యావరణానికి ముప్పు వాటిళ్ళుతూ భావితరాలకు ముంచు కొచ్చే ప్రమాదమే అధికంగా ఉందన్నారు. ప్లాస్టిక్ కవర్లను రోడ్లపై, డ్రైనేజీ కాలు వల్లో పారవేయటం ద్వార వర్షాలు కురిసిన ప్పుడు నీటి ప్రవాహానికి కాలు వల్లో డ్రైనేజీనీరు ముందుకెళ్ళకుండా అడ్డుపడి ప్రజల జీవన విధానానికి ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు మొండుగా ఉన్నాయన్నారు. కిరాణాషాపులు, దుఖానాలు, వ్యాపార సముదాయాల్లో ప్లాస్టిక్ కవర్ల వాడకం నిత్యకృత్య మైం దని అందువల్ల జూన్ 1వ తేది నుండి పామిడిలో ప్లాస్టిక్ కవర్ల వనియోగం నిషేదం అని క్రయావిక్రయాలు జరిగినట్లైతే చర్యలు తప్పవని వ్యాపార స్థులను హెచ్చరించారు. కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ పర్యావరణానికి జీవకోటి మానవాళి మనుగడకు ప్రశ్నార్థంగా మారుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించటం జరుగుతుందని తెలియజేశారు. వ్యాపారస్థు లందరూ చెత్తాచెదా రం ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా రెండు చెత్త బుట్ట లను పెట్టుకుని తడిచెత్త ఒకదానిలో పొడిచెత్త మరోదానిలో వేసుకుని చెత్తను తీసుకెళ్ళే గ్రామపంచాయతీ వాహనం వచ్చినప్పుడు అందులో వేయా లని సూచించారు. దుఖానాల్లో ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లను ఈ నెలాఖరు లోగా వినియోగించుకోవాలని తదనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది తనిఖీల్లో ఎవరైనా ప్లాస్లిక్ కవర్లను వినియోగిస్తున్నట్టు బహిర్గతమైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలకు ఉపక్రమిస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ శానటరీ సిబ్బంది, వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం కారణంగా ఎదురయ్యే పరిణామాలపై అవగాహణ కల్పిస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ.

ప్రపంచ మెట్రాలజీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహణ

అనంతపురం న్యూటౌన్, మే 14 ప్రభాతవార్త

ప్రపంచ మెట్రాలజీ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం అనంతపురం జిల్లా బంగారు దుకాణాల అసోసియేషన్ వారితో లీగల్ మెట్రాలజీ శాఖ, అనంతపురం వారి ఆధ్వర్యంలో ఒక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగారు వ్యాపారులు, సాధారణ ప్రజలు భాగస్వామ్యమయ్యారు. బంగారు కొనుగోలు విషయంలో జరుగుతున్న మోసాలు, వాటిపై చట్టపరమైన చర్యలు, వినియోగదారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విస్తృతంగా తెలియజేశారు. అలాగే తూనికలు, కొలతల విషయంలో పాటించవలసిన అంశాలపై అవగాహన కల్పించారు. వ్యాపారస్తులకు అవగాహన కల్పించేందుకు పాంప్లెట్‌లు పంపిణీ చేయబడి, తగిన నిబంధనలపై చర్చ నిర్వహించా రు. ఈ కార్యక్రమం ప్రజల్లో చట్ట ప రమైన అవగాహనను పెంపొ ందించడం లో ముఖ్యపాత్ర పోషి స్తుందన్నారు. సదస్సులో సుధాక ర్, ఆసిస్టె ంట్ కంట్రోలర్, వై.జి .శంకర్, ఇన్స్పెక్టర్, యుం.మహ మ్మద్ గౌస్, ఇన్స్పెక్టర్, పి. శ్రీని వాసులు, సీనియర్ టెక్నికల్ ఆసిస్టెంట్ వినియోగదారుల సంఘ అభ్యర్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ మెట్రాలజీ దినోత్సవం జరుపకుంటున్న దృశ్యం

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పై విజలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

అనంతపురం కలెక్టరేట్ మే 14 ప్రభాతవార్త

ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి అయిన వై బి పి టి ఏ ,ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం రెవిన్యూ అధికారులతో కలసి విజలెన్స్ అధికారులు అనంతపురము జిల్లా, బొమ్మనహాల్ మండలంలో బొమ్మనహాల్ గ్రామం నుండి గోవిందవాడ క్రాస్ పోవు రోడ్డు లో బండూరు హెచ్ ఎల్ సి కెనాల్ బ్రిడ్జి వద్ద వాహన తనిఖీ చేసి కర్ణాటక రాష్ట్రములోని చెళ్ళకేర గ్రామంనకు అక్రమ రవాణా చేయుచున్న 28 క్వింటాల్ (48 బ్యాగులు) పిడిఎస్ బియ్యముతో పాటు రీతి14ది2153 నెంబర్ గల బులోరా వాహనమును జప్తు చేసి ఈసీ యాక్ట్, 1955 నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకొను నిమిత్తం బొమ్మనహాల్ మండలం తాసిల్దార్ కార్యాల యంలో డిప్యూటీ తాసిల్దార్ పి. లక్ష్మికాంత్ నాయక్, స్వాధీనపర చడం జరిగినది. తదుపరి నిందితులు 1) హరిజన లక్ష్మణ్ (డ్రైవర్), తిరుమల నగర్ క్యాంపు, రూపనగుడి రోడ్, బళ్ళారి జిల్లా, తాలూకా, కర్ణాటక రాష్ట్ర ము 2) వాహన యజమాని, బియ్యం వ్యాపారి దర్గా హున్నూరు నకు చెందిన గూని ఎల్లప్పలపై బొ మ్మన హాల్ పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయుంచడమైనది. అధికారులు సివి కే. శ్రీనివాసులు; డి సి టీ ఓ ,బి. సురేష్ కుమార్; సి ఎస్ డి టి పి. లక్ష్మికాంత్ నాయక్, తహశీలా ్దరు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారని విజిలెన్స్ అధికారులు తెలిపారు..

అక్రమ రవాణా చేస్తున్న పీడీఎస్ బియ్యం వాహనం తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

సీనియారిటీ జాబితాను సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 33(ఎ), 33(బి), 33(సి) ప్రకారం రూపొందించాలి

అనంతపురం న్యూటౌన్, మే 14 ప్రభాతవార్త

ప్రధానోపాధ్యాయుల (పాఠశాల సహాయకుల నుంచి ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల సీనియారిటీ జాబితా) పదోన్నతుల జాబితాలో అనేక పొరపాట్లు/తప్పిదాలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ గుర్తించిందని తత్సంబంధిత జాబితా రోస్టర్ కమ్ మెరిట్‌ప్రకారం రూపొందించబడిందని తెలుస్తోందని ఎస్ఎల్‌టిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు డిఇఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాస్తవంగా మెరిట్ కమ్ రోస్టర్ విధానంలో రూపొందించబడాలని స్పష్టం చేస్తోంది. ఆ మేరకు సీనియారిటీ జాబితాను సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 33(ఎ), 33(బి), 33(సి) ప్రకారం రూపొందించవలసిందిగా కోరుతోంది. డీఈవోను కలిసిన వారిలో ఎస్ఎల్‌టిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి, ఎన్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, ఎస్ఎల్‌టిఏ జిల్లా అధ్యక్షులు వై.ఆది శేషయ్య, ఆర్.శ్రీరాములు, అపాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి పాల్గొన్నారు.

డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నూతన వైద్యుడు బాధ్యతల స్వీకరణ

యాడికి 14 మే (ప్రభాతవార్త) యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన వైద్యుడిగా సాయి సుమంత్ రెడ్డి నియామకమైనట్లు ఉన్నతాధి కారులు తెలిపారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించినట్లు వారు తెలిపా రు. ఆయన కడప జిల్లా ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన వారని , , ఎంబిబిఎస్ ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి నగరమందు విద్యాభ్యాసం చేశారని వారు తెలిపారు.



నూతన వైద్యుడు సాయి సుమంత్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు

తాడిపత్రిటౌన్, మే 14 ప్రభాతవా ర్తమాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై టిఎన్ టియుసి రాష్ట్ర నాయకుడు సోమశేఖర్ నాయుడు బుధవారం తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తమ నాయకుడు జెసి ప్రభాకర్ రెడ్డిని ఉద్దేశించి నీకు చీము నెత్తురు ఉంటే, మీ ఇంట్లో మొగోడు అనేటోడు ఉంటే అడుగుపెట్టి చూడమని, నిన్ను తాడిపత్రి బజార్ లో చెప్పుతో కొట్టి తిప్పుతాను నా తోట గేటు కూడా దాటలేవు రా అని అసభ్యకర పదజాలంతో దూషించాడని ఈ విష యమై గతంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చిన తీసుకోలేదన్నారు. ప్రస్తుతం పోలీస్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయ కులు, తదితరులు పాల్గొన్నారు

పట్టణ సివికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

నిట్టూరు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట

యాడికి 14 మే (ప్రభాతవార్త) మండల పరిధి నిట్టూరు గ్రామం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట బుధవారం అర్చకుల మంత్రోచ్చారణలతో, భక్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నాగదేవత సహిత, బొడ్డు రాయి ధ్వజ, శిఖర కలశ ప్రతిష్ట , రాజ గోపుర కుంబాభిషేకం, తదితర కార్యక్రమాల అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈనెల 12వ తేదీ నుండి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం స్వామి వారి విగ్రహములకు కళావాహన, ప్రాణ ప్రతిష్ట , ధేను, కక్ష జ్వాలా దర్శ నం, పూర్ణాహుతి కలసో ద్వాసన, మహా సంప్రోక్షణ, కుంభా భిషేకం, అనంతరం మహా నివేదన మంగళహారతి భక్తులకు తీర్థప్రసా దాలు పంపిణీ చేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ట అనంతరం తరలివచ్చిన భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు

కూడేరు, మే 14 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, కూడేరు సర్పంచ్ లలితమ్మ, మండల కన్వీనర్ చోళసముద్రం మురళి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం, అలాగే ఎంపీడీవో కార్యాలయం ఆవరణములో రక్తదాన శిబిరం, కలగళ్ల రోడ్డు జాతీయ రహదారి ప్రక్కన తెలుగుదేశం పార్టీ జండా కట్ట దగ్గర భారీ కేక్ కట్ చేసిన అనంతరం ప్రజలకు, కార్యకర్తలకు నాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ. .ఉరవకొండ నియోజకవర్గం ప్రజల ఆశాకిరణం, నాయకులు కార్యకర్తలు తమ గుండెల్లో పెట్టుకుని అభిమానించే నాయకుడు ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ అని ఆయన జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఇంత ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు, మహిళా కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ కూడేరు గ్రామం మండల నాయకులు పాల్గొన్నారు.

పయ్యావుల కేశవ్ పుట్టిన రోజు సందర్భం గాకేక్‌కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అంగరంగ వైభవంగా అంకాలమ్మ జాతర

జాతర సందర్భంగా రాతిదూలం లాగుడు పోటీలు

పుట్లూరు,మే14(ప్రభాతవార్త):మండలంలోని మడ్డిపల్లి గ్రామంలో అంకాలమ్మ తల్లి జాతరను గ్రామప్రజల ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.జాతర సందర్భంగ

04ATP14_04ATP14.qxd 14-05-2025 PM 11:41 Page 1

నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు వైభవంగా ప్రారంభం

- 40లక్షలతో నిర్మించిన పలు కట్టడాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ - దుర్గమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల ఊరేగింపు - హరియానచెరువు నుంచి పాల కావడి ఊరేగింపు - నసనకోటలో అంతటా ఆధ్యాత్మిక వాతావరణం

నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యాలు

రామగిరి, మే 14 ప్రభాతవార్త

రామగిరి మండలం నసనకోటలో దుర్గమాంబ జాతర మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానం వద్ద రూ.40 లక్షల నిధులతో నిర్మించిన ప్రొటెక్షన్ వాల్ రైలింగ్ అదనపు సౌకర్యాలు నాగలకట్ట నిర్మాణాలను ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. చాలా ఏళ్ల తర్వాత జాతర మహోత్సవం నిర్వహిస్తుండటంతో నసనకోటతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఒక ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తోంది. తొలి రోజు కార్యక్రమంలో భాగంగా దుర్గమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల ఊరేగింపు వైభవంగా సాగింది. హరియాన్ చెరువు గ్రామం నుంచి పాల కావిడి ఊరేగింపు కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా స్వామివారికి జలధివాసము కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజుల తర్వాత విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించనున్నట్లు అర్చకులు తెలిపారు. అఖండ దీపారాధన, సభాపందనము, గోపూజ, గంగ పూజ, గణ పతి పూజ, స్వస్తిపుణ్యాహ వచనము, శ్రీ అభయాంజనేయ స్వామికి జలా ధివాసము వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంకాల వేదపారాయణము, శ్రీ లలితా సహస్ర పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, సిద్దార్థ దంపతులతో పాటు పంచాయతీ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నసనకోట గ్రామంలో చాలా ఏళ్ల తర్వాత ఈ ఉత్సవాలు జరుగుతుండటం చాలా సంతోషంగా ఉందని, ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తులందరూ పాల్గొనాలని శ్రీరామ్, సునీత విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ వారు దగ్గరుండి పర్యవేక్షించారు.

గాండ్లపెంట ఎంపిపి ఎన్నిక సందర్భంగా వైసిపికి గట్టి ఎదురు దెబ్బ

- ఇన్‌చార్జ్ ఎంపిపి గంగూజమ్మ వైసిపి వీడి టిడిపిలోకి చేరిక - పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కందికుంట - గాండ్లపెంట టిడిపి ఎంపిపి అభ్యర్థిగా సోమశేఖర్‌రెడ్డి.. ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మే 14 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలోని గాండ్లపెంట మండలంలో వైసిపికి ఎదురు దెబ్బ తగిలింది. వైసిపికి చెందిన గాండ్ల పెంట ఇన్‌చార్జ్ ఎంపిపి గంగోజమ్మ ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి బుధవారం చేరారు. స్థానిక ఎమ్మెల్యే కందికుంట నివాసంలో పార్టీలో చేరిన గంగోజమ్మకు టిడిపి కండువా కప్పి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 19వ తేదిన జరిగే ఎంపిపి టిడిపి అభ్యర్థిగా సోమశేఖర్‌రెడ్డిని ప్రకటిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వైసిపి పార్టీ విధానాల వల్ల విసుగు చెంది, సొంత పార్టీ నాయకులు టిడిపిలోకి చేరుతున్నారని, అందులో భాగంగానే గాండ్లపెంట ఇన్‌చార్జ్ ఎంపిపి గంగోజమ్మ టిడిపిలోకి చేరిందన్నారు. తన పార్టీపై విశ్వాసంతో పార్టీలో చేరిన ఇన్‌చార్జ్ ఎంపిపి గంగోజమ్మకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అభ్యర్థి సోమశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి సీనియర్ నాయకులు వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

ఎంపిటిసిలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

గత ప్రభుత్వం శంకుస్థాపనలకే పరిమితమైంది

- ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాకనే నిధులు వస్తున్నాయి - 13వ డివిజన్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి - గత 11 నెలల కాలంలో 30 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టాం - మరో 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు.. స్పెషల్ గ్రాంట్ నిధులు తీసుకొస్తాం

అనంతపురం అర్బన్, మే 14 ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు కేవలం శంకుస్థాపనలు మాత్రమే జరిగాయని ఎక్కడా నిధులు విడుదల కాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాతే నిధులు వస్తున్నాయని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. 13వ డివిజన్లో సీసీ రోడ్డు, డ్రైనేజీలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. 41 లక్షలతో ఇక్కడ 750 మీటర్ల డ్రైనేజీ లు, 170 మీటర్ల సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. చాలా రోజులుగా ఈ పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు, కానీ నిధులు విడుదల చేయలేకపోయాంన్నారు. ఇప్పుడు మున్సిపల్ గ్రాంట్లతో ఈ పనులు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 30 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు అనంతపురంలో జరిగాయని రానున్న రెండు నెలల్లో అవి పూర్తవుతాయన్నారు.

30 కోట్ల రూపాయల పనులకు కూడా శ్రీకారం చుట్టి నట్లు తెలిపారు. స్పెషల్ గ్రాండ్ నిధులు తీసుకొచ్చి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రుద్రంపేట, 80 ఫీట్ రోడ్డు పనులను కూడా తాము పూర్తి చేశామని వివరించారు. డ్రైనేజీ సమస్య లను ఎక్కడికక్కడ పరిష్కరిస్తున్నామన్నారు. మరోవైపు మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కార్పొరేటర్ లాలెప్ప, మాజీ కార్పొరేటర్ రాజా రావు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, కడియాల కొండన్న, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపు నాటి రమేష్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

గుత్తి, మే 14 ప్రభాతవార్త

రాష్ట్ర విద్య ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ గుత్తి మండలంలో రెండు రోజుల పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని బేతాపల్లి గ్రామంలో రెవెన్యూ సంస్థ వేల కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ శంకుస్థాపనకై చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం మాసినేని హై స్కూల్ ఎదురుగా మంత్రి బస చేయనున్న ప్రాంతాన్ని తనిఖీ చేశారు. జిల్లా అధికార యంత్రాంగం సంయుక్తంగా ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వకుండా తమ విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఆయన తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారా యణ శర్మ, ఆర్డీవో శ్రీనివా సులు, డీఎస్పీ శ్రీనివాసులు, తహశీల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభా కర్ నాయక్, సీఐ వెంకటే శ్వర్లు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

పుట్టపర్తిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయండి పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి రూరల్ మే 14 ప్రభాతవార్త :

వాణిజ్య సంస్థల సామాజిక బాధ్యత నిధి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రముఖ కంపెనీలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు, జాయ్ లూక్కాస్ కంపెనీ ప్రతినిధులు బుధవారం పుట్టపర్తి లోని పలు పర్యాటక ప్రదేశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు పర్యటించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100 వ శత జయంతోత్సవాల సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తగిన చేయుతనివ్వాలని పలు కార్పొరేట్ సంస్థలను ఆమె కోరారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని శిల్పారామం పుడా పరిధిలో ఉన్న పార్కు స్థలాన్ని చిత్రావతి పరివాహక ప్రాంతం ఆంజనేయస్వామి విగ్రహం, తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యేతో పాటు ప్రముఖ జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు జాయ్ లూకాస్, రోబిన్ ,మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద,ప్రభుత్వ అధికారులు, పర్యాటక అధికారి నర్సయ్య ,స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులతో పాటు పరిశీలించారు. పుట్టపర్తి చిత్రావతి ప్రాంతాన్ని సుందరీకరణ అభివృద్ధి పనులకు కార్పొరేట్ సోషియల్ రెస్పాన్స్ బ్యూలిటి నిధులతో అభివృద్ధి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జాయ్ లూకాస్ జ్యువెలరీ ప్రతినిధుల ను కోరారు. అదే విధంగా పుడా పరిధిలో ఉన్న 14 పార్కుల అభివృద్ధికి తగిన తోడ్పాటు నివ్వాలనీ విన్నవించారు. పుట్టపర్తి శిల్పారామంలో తగిన మౌలిక వసతుల కల్ప నకు తగిన అభివృద్ధికి సహకా రం ఇవ్వాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథ్ రెడ్డి తోపాటు జాయ్ లూకాస్ జ్యు వెలరీ కంపెనీ ప్రతినిధులు జాయ్ లూకాస్ , రిబిన్ తో కలసి అభివృద్ధి పనులపై చర్చించారు. తమ కంపెనీ ద్వారా పుట్టపర్తి పర్యాటక రంగ అభివృద్ధికి తగిన నిధులు ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తామని ఆ కంపెనీ ప్రతి నిధులు జాయ్ లుక్కాస్, రిబిన్‌లు తెలిపారు. సత్యసాయి బాబా ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరుకున్నారు.

చిత్రావతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె

నవ్విపోదురు గాక మాకేంటి సిగ్గు..!

(మొదటి పేజీ తరువాయి) వైనం హాస్యాస్పదంగా మారింది. ఎందుకంటే ఇది సక్రమమే అయితే జలవనరుల శాఖ అధికారులు నామ మాత్రంగా రెండు టిప్పర్లను జప్తుచేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించడం, కొన్ని రోజుల పాటు స్టేషన్‌లో నిలిచిపోయిన వాహనాలకు మట్టి తరలిస్తున్న అక్రమార్కులు బాడుగ చెల్లించడం దేనికి సాక్ష్యమో తెలపాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ చెరువులో సాగుతున్న అక్రమ మట్టి తరలిం పును కళ్లకు కట్టినట్లు చిత్రీకరించిన కొందరు నాయకులు జిల్లా స్థాయి అధికా రులకు ఫిర్యాదు చేసినా అవి బుట్టదాఖలా కావడం అక్రమా ర్కులు దోచేస్తు న్నా అధికారులు దాచేస్తున్నారనడానికి నిదర్శనమని విమర్శలు వినిపిస్తు న్నాయి.

:రూ. కోట్లు కొల్లగొడుతున్నా కునుకు తీస్తున్న యంత్రాంగం..! - 2024 అక్టోబరు నెలలో ప్రారంభించిన అక్రమ మట్టి తరలింపు ప్రక్రియ ఆరు నెలలుగా అంతరాయం లేకుండా కొనసాగుతోంది. మూడు భారీ యంత్రాలను వినియోగించి రోజుకు 10 గంటల పాటు దాదాపు 40 టిప్పర్లతో రోజుకు సగటున 300 ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ లెక్కన ఒక్కో యంత్రం రోజుకు 100 ట్రిప్పులు, గంటకు 10 ట్రిప్పులు వంతున లోడు చేస్తున్నట్లు సమాచారం. ట్రిప్పుకు రూ. 600 లు వసూలు చేస్తుండగా 10 ట్రిప్పులకు రూ. 6 వేలు వసూలు చేస్తున్నారు. కానీ ఈ యంత్రాలకు గంటకు అద్దె రూ. 2,500 లు. ఆ లెక్కన అద్దె పోనూ రూ. 3,500 లు లోడింగులోనే అన్నదాతల నెత్తిన రుద్దుతున్నారు. ఆ వంతున ఈ ఆరు నెలల్లో 54 వేల ట్రిప్పులు మట్టిని తరలించినట్లు, ఆ లెక్కన 5,400 గంటలకు రూ.3,500 చొప్పున రూ. 1.89 కోట్లపైనే రైతుల నెత్తిన అనవసర భారం మోపినట్లు అన్నదాతలు అంచనాలు వేసుకుంటున్నారు. అక్రమార్కుల సంపాదనకు విశాలమైన చెరువు వేదికగా రాయలచెరవు ప్రాంత రైతులు, సామాన్య ప్రజలు కేవలం ప్రేక్షకులుగా మారడం విశేషం.ఈ విషయంపై జలవనరుల శాఖ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా మౌనమే సమాధానమైంది.

టీడీపీలో వర్గ విభేదాలకు తావు లేదు

అందరూ టీడీపీ కుటుంబ సభ్యులమే - పార్టీకి పనిచేసిన వారికే తగిన గుర్తింపు పదవులు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్త చెరువు, మే 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ లో వర్గ విభేదాలకు తావులేదు అందరూ టిడిపి కుటుంబ సభ్యులే , ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త పార్టీకి బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి కొత్తచెరువు మండల టిడిపి నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీకి పనిచేయని వారికి పదవులకు దూరంగా పెడతామని తెలిపారు. పార్టీకిక్షపడిన కార్య కర్తలకే తగిన గుర్తిం పుని ఇస్తామన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న విభేదాలు ఉంటే కుటుంబ సభ్యుల్లా కలిసికట్టుగా కూర్చొని సమస్యను పరిష్కరించు కుందామని తెలిపారు. కుటుంబ సభ్యులను సైతం పక్కనపెట్టి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అహర్నిశలు సేవ చేస్తున్నారని అలాంటి నాయకుడిని, టిడిపిని 2019 లో గెలిపించుకోలేకపో యారని కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు భవిష్యత్తులో పార్టీకి పనిచేసిన వారికే పైన గుర్తింపుని ఇస్తామని తెలిపారు.

. పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పని చేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలివేషన్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ కి తీవ్ర నష్టం కలిగిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపిం చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొత్తచెరు వు మండల కన్వీనర్లు శ్రీనివాసులు రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి — హాజరైన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు

మొబైల్ యాప్‌లపై అన్ని శాఖల హెచ్‌ఓడిలు అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి(కలెక్టరేట్) , మే 14, ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర మొబైల్ యాప్ పై జిల్లాలోని అన్ని శాఖల హెచ్ ఓ డి లు అవగాహన కలిగి ఉండాలను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోనే పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఈనెల 17వ తేదీ మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాల ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, గ్రామ వార్డు సచివాల యాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూ డవ శనివారం స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ వేసవి వడగాలుల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్య లు ప్రజలందరికీ వివరించాలన్నారు. ఆ రోజున గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామపంచాయతీల పారిశు ధ్య కార్మికులు తదితరులతో సమావేశం నిర్వహించి వారికి వేసవి వడగాలుల దృష్ట్యా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు వివరించాలన్నారు. వారు చేయవలసిన పనులు చేయకూడని పనులు ఏమిటో స్పష్టంగా తెలియజే యాలన్నారు. ఇందుకు సంబంధిం చిన కరపత్రాలను కూడా సిద్ధం చేసి ఆ రోజున ప్రజలందరికీ పంపిణీ చేయాల న్నారు. పిల్లలు వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకలను ప్రత్యేకించి వడగాలుల బాధితుల కోసంకేటాయించాలన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాల్లోనూ ముఖ్యమైన ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన — హాజరైన సంబంధిత శాఖల అధికారులు

అనారోగ్యంతో మాజీ మున్సిపల్ చైర్మన్ ముజఫర్ అలీ మృతి

కదిరి, మే 14 ప్రభాతవార్త

స్వర్గీయ మాజీ మంత్రి నిజాం వలి కుమారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముజఫర్ అలీ బుధవారం తెల్లవారు జామున ఆధోనిలో అనారోగ్యంతో మృతి చెందారు. వెంటనే వారి భౌతిక కాయాన్ని స్వగ్రామమైన కదిరి పట్టణానికి తీసుకొచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ముజఫర్ అలీ మృతి చెందాడన్న విషయం తెలుసుకుని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు ముజఫర్ అలీ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

ముజఫర్ అలీ మృతి బాధాకరం : ఎమ్మెల్యే కందికుంట - మాజీ మున్సిపల్ చైర్మన్ ఎంఎస్ ముజఫర్ అలీ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ముజఫర్ అలీ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్‌గా ముజఫర్ అలీ అందించిన సేవలను కొనియాడారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ : కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ ముజఫర్ అలీ మృతి బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమ యాదవ్ పేర్కొన్నారు.

ముజఫర్ అలీ మృదు స్వభావం గల వ్యక్తి అని కొనియాడారు. నేడు ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముజఫర్ అలీ (ఫైల్‌ఫోటో) — ముజఫర్ అలీ పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

పెద్దారెడ్డి నీ మాట నిలబెట్టుకో నన్ను ఈడ్చుకెళ్ళి ఎప్పుడు కొడతావ్??

గతంలో పెద్దారెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జెసి

తాడిపత్రిటౌన్, మే 14 ప్రభాతవార్త

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నీ మాట నిలబెట్టుకోవాలంటూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి సవాల్ విసిరారు. గతంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన వ్యాఖ్యలపై జెసి ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. సోలార్ కంపెనీల కోసం రైతులు ఇచ్చిన పొలాలను నువ్వు స్వాధీన పరుచుకుని మరింత భూమిని ఆక్రమించి నువ్వు అనుభవిస్తున్నావు అంటూ ఆరోపించారు. ఈ విషయమై అనాడు ఫిర్యాదు చేస్తే నా పొలంలో అడుగుపెట్టి చూడండి ఈడ్చుకపోయి తంతానంటూ ఘాటు విమర్శలకు పాల్పడ్డావు, నేడు మీ పొలంలో అడుగు పెట్టారు. హద్దులు గుర్తించారు మరి నాడు నువ్వు మాట్లాడిన మాటలకు సాక్షులుగా ఆలూరు రామచంద్రారెడ్డి, ఇంజనీరింగ్ కాలేజీ అధినేత రమేష్ రెడ్డి ఉన్నారు. పొలంలో అడుగు పెట్టారు.

నన్ను ఈడ్చుకెళ్లి తన్ని నీ మాట నిలబెట్టుకో అం టూ జేసి ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై ఘాటు వాఖ్యలు చేశారు. స్థానిక జెసి నివాసంలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై ఘాటు విమర్శలు చేశారు. మేధావులు పోలీసులు వైయ స్సార్సీపి కార్యకర్తలు జరుగు తున్న పరిస్థితులను గమనించాలన్నారు. అం తా లీగల్ గానే పోతున్నామని అక్రమాలను ఉపేక్షించేది లేదన్నారు. ఊరు విడిచి సంవత్సరం గడిచిందని ప్రజలు పండగ చేసుకుంటు న్నారని తెలి పారు. మాజీ ఎమ్మెల్యే రావాలని ప్రయ త్నించిన ఊరు ప్రజలే రానివ్వర న్నారు. జగన్ ఇలాంటి వాళ్లను చేరదీయడం మంచిది కాదన్నా రు. ఆలూరు రామచంద్రారెడ్డి లాంటి వారితో మా కుటుంబం ఎదిగా మని వారి కుమారుడు మా ఇంటికి వచ్చి వెళ్లిన వారిపై ప్రేమతో ఉన్నామ న్నారు. పెద్దారెడ్డి నాడు నా పొలంలో రాయి పీకి చూడండి అన్నారని నేడు రాయి పీకారు నాటి మాటను నిలబెట్టుకోవాలని పెద్దారెడ్డికి జేసి ప్రభాకర్ రెడ్డి సవాల్ విసిరారు.

మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్ రెడ్డి

సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని

కనేకల్లు, మే 14 ప్రభాతవార్త

సీనియర్ పాత్రికేయులు వై.ప్రదీప్‌రెడ్డి కూ తురు వై. నిత్యారెడ్డి సీబీఎస్ఈ (సెంట్రల్ సిలబస్) పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిబ్రకనబరిచింది. అనంత లక్ష్మి స్కూల్లో చది విన ఈ విద్యార్థిని పది పరీక్ష ఫలితాల్లో 445/500 మార్కులతో సత్తా చాటింది. మెరుగైన ఫలితాలు సాధించడంతో పాఠశాల యాజమాన్యంతో పాటు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 89 శాతం మా ర్కులు రావడానికి ఉపాధ్యా యుల కృషి కూడా ఎంతో ఉందని వారి ప్రోత్సాహంతో పాటు తల్లిదండ్రుల సహకారంతో ఉందని విద్యార్థిని నిత్యా రెడ్డి పేర్కొన్నారు.

వై. నిత్యారెడ్డి

హత్య కేసులో ఎమ్మెల్యే సమీప బంధువు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) గురైన చిప్పగిరి లక్ష్మీనారాయణ,గుమ్మనూరు నారాయణకు మధ్య రైల్వే రైల్వే కాంట్రాక్టు కమిషన్ల విషయంలో విభేదాలు ఉన్నట్లు పోలీసులు తెలి పారు.గత గొడవల సందర్భంగా లక్ష్మీనారాయణ గుమ్మనూరు నారా యణ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయిస్తానని బెదిరించినట్లు పోలీసులు పేర్కొ న్నారు.దీంతో కక్ష పెంచుకున్న నారాయణ లక్ష్మీనారాయణ శత్రువులైన బెవర్ గౌసియా,పూనగొండ్ల రాజేష్, పెద్దన్నలతో చేయి కలిపి హత్యకు కుట్ర పన్నారన్నారు.హత్యకు ఉపయోగించిన లారీ